సరస్వతీ నమస్తుభ్యం..

- చదువుల తల్లి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు
- మండపాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసాలు


కామారెడ్డిలో చిన్నారులకు అక్షరాభ్యాసం


భిక్కనూరులో కుంకుమపూజ చేస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్ : శక్తిస్వరూపిణి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అమ్మవారికి భక్తులు కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాల్లో ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువతులు, మహిళలు దాండియాతో సందడి చేశారు. అమ్మవారు శుక్రవారం సరస్వతీమాత అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా, చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు. పలుచోట్ల అన్నదానాలు, హోమాలు చేశారు. మహమ్మద్‌నగర్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ దంపతులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. తొమ్మిదేళ్లుగా జెడ్పీ చైర్‌పర్సన్ కుటుంబీకులు విగ్రహదాతగా నిలుస్తున్నారు. ఏడుపాయల వనదుర్గామాతను చైర్‌పర్సన్ దంపతులు దర్శించుకున్నారు.


దేవునిపల్లిలో పూజలు చేస్తున్న మాలధారులు


తాడ్వాయిలో పూజలు చేస్తున్న భక్తులు


బోనం ఎత్తుకున్న జెడ్పీచైర్‌పర్సన్ దఫేదార్ శోభ


బిచ్కుందలో కుంకుమార్చన


తాడ్వాయి మండలం కృష్ణాజీవాడిలో అన్నదానం


లింగాపూర్‌లో అమ్మవారికి బోనాలు..


దోమకొండలో హారతి ఇస్తున్న భక్తులు


రాజంపేటలో కుంకుమార్చన


ఎల్లారెడ్డిలో దీపోత్సవం


మాగిలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు


మాగిలో పూజలు చేస్తున్న సర్పంచ్, భక్తులు


గురురాఘవేంద్ర కాలనీలో కుంకుమ పూజ


ఎండ్రియాల్‌లో కరెన్సీనోట్లతో అలంకరణ

స్థలం, హమాలీలను కేటాయించాలి

కామారెడ్డి టౌన్: రైస్ మిల్లర్లు భారత ఆహార సంస్థకు అందించాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను వేగవంతంగా అందజేసేందుకు గోదాముల్లో అవసరమైన స్థలం, హమాలీలను ఇవ్వాలని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ప్రకాశ్‌వర్మను కోరారు. ఎఫ్‌సీఐ మేనేజర్‌గా కొత్తగా వచ్చిన ప్రకాశ్‌వర్మ శుక్రవారం అదనపు కలెక్టర్‌ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ అభిషేక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

బీఆర్‌ఎస్‌కు పీఎంపీల మద్దతు



బాన్సువాడ రూరల్: బాన్సువాడ నియోజవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మరోసారి బరిలో నిలువనున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి బాన్సువాడ డివిజన్‌లోని పీఎంపీ, ఆర్‌ఎంపీ వైద్యులు మద్దతు పలికారు. బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్ ఆధ్వర్యంలో శుక్రవారం పోచారం గ్రామంలోని స్పీకర్ నివాసానికి వెళ్లి ఈ మేరకు ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని అందజేశారు. పేదలకు సేవచేసే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యేగా పోటీచేసే అవకాశం కల్పించిన బీఆర్‌ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

తీరొక్కపూల సంబురం


కామారెడ్డిలోని శివసాయిపార్క్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తీరొక్కపూలతో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటుతున్నాయి. జిల్లాలో శుక్రవారం మహిళలు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. పలుచోట్ల అట్లబతుకమ్మ, మరికొన్నిచోట్ల సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. దేవునిపల్లిలో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేస్తూ స్థానిక మహిళలు బతుకమ్మలపై ఫ్లకార్డులు ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ దేవునిపల్లిలో..


మాగిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


సిర్‌పూర్‌లో ఒకేకలర్ చీరలో మహిళలు


ఎల్లారెడ్డిలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


గండిమాసానిపేటలో..


బాన్సువాడ మండలం కోనాపూర్‌లో..

మంత్రి ప్రశాంత్‌రెడ్డికి పరామర్శ



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా, ఆయనను బాల్కొండ నియోజక వర్గంలోని వేల్పూర్‌లో మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఎంపీపీ కొడి రవి, వైస్ ఎంపీపీ నర్సింలు, డీసీఎంఎస్ డైరెక్టర్ కపిల్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంజీవులు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు జలంధర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు మంత్రిని పరామర్శించిన వారిలో ఉన్నారు.

కబడ్డీ టోర్నీ విన్నర్ నర్వజట్టు


నర్వజట్టుకు మెమెంటో, షీల్డ్‌ను అందజేస్తున్న నిర్వాహకులు

నిజాంసాగర్(జుక్కల్): దేవీశరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మహమ్మద్ నగర్ మండలంలోని నర్వలో రెండు రోజులపాటు వీహెచ్‌పీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్ శుక్రవారం రాత్రి ముగిసింది. మొత్తం 24జట్లు పాల్గొనగా, నర్వ జట్టు విన్నర్‌గా, లింగంపేట మండలం పర్మళ్ల జట్టు రన్నర్‌గా నిలిచాయి. విన్నర్‌జట్టుకు రూ.10వేల నగదుతో పాటు షీల్డ్, రన్నర్ జట్టుకు రూ.5 వేల నగదు, షీల్డ్ అందజేశారు. సర్పంచ్ గోర్గంటి సంగమణిరాములు, టోర్నీ నిర్వాహకులు హరీశ్‌గౌడ్, నామ రాజు, ఈశ్వర్, రాజేందర్, రాజు, రాకేశ్‌గౌడ్, అరవింద్‌గౌడ్, సంతోష్, శేఖర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బూర్గుల్‌లో జడకొప్పు



నిజాంసాగర్(జుక్కల్): దసరా, ఉగాది, సంక్రాంతి పండుగ రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో కొలాటలు, జడకొప్పుల ఆటలు ఆడటం ఆనవాయితీగా వస్తోంది. శుక్రవారం మహమ్మద్‌నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామ యువకులు జడకొప్పు కట్టి నాటి కళకు జీవం పోశారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నీ ప్రారంభం



గాంధారి(ఎల్లారెడ్డి): మండలంలోని సర్వాపూర్‌లో కబడ్డీ టోర్నీని సర్పంచ్ కన్నెబోయిన లక్ష్మి, మాజీ సర్పంచ్ మనోహర్‌రావు శుక్రవారం ప్రారంభించారు. రెండు రోజులపాటు టోర్నీ కొనసాగుతుందని, విజేతలకు బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.

సరంపల్లిలో హోమియో వైద్యశిబిరం



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని ఆరోవార్డు సరంపల్లిలో కౌన్సిలర్ ఆకుల రూపరవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం హోమియోపతి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ దేవయ్య బృందం స్థానికులకు వైద్య పరీక్షలు అందజేసి ఉచితంగా మందులు అందజేశారు. మొత్తం 130 మందికి వైద్యపరీక్షలు చేసినట్లు కౌన్సిలర్ తెలిపారు.

తహసీల్దార్‌కు ఫిర్యాదు



భిక్కనూరు: మండలకేంద్రంతోపాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాగద్దెలపై ఎలాంటి కవర్లు కప్పలేదని శిలాఫలకాలపై బీఆర్‌ఎస్ రంగు కనిపించకుండా చర్యలు తీసుకోలేదని భిక్కనూరు పట్టణ బీజేపీ నేతలు అరిగే నర్సింలు, ఉప్పరి రమేశ్, గంధం రాజులు శుక్రవారం తహసీల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్ అనుష్కకు ఫిర్యాదును అందజేశారు.

గడపగడపకు కాంగ్రెస్

రాజంపేట: మండల కేంద్రంలో శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికీ వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే వీరన్నపటేల్, బాలకిషన్, సుధాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రంగ గంగాధర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు బెస్త చంద్రం, యువజన విభాగం అధ్యక్షుడు షాదుల్, వైస్ ప్రెసిడెంట్ మ్యాకల నర్సింలు, మండల మైనార్టీ నాయకులు ఎండీ షాదుల్ తదితరులు పాల్గొన్నారు.

పంటపొలాల పరిశీలన



కామారెడ్డి రూరల్: మండలంలోని క్యాసంపల్లిలో వరిపంటను ఏవో శ్రీనివాస్‌రావు, ఏఈవో తేజశ్వినితో కలిసి ఏడీఏ అపర్ణ శుక్రవారం పరిశీలించారు. భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులు (పీఎస్‌బీ) వాడకం యూరియా దఫదఫాలుగా వాడడం వల్ల వరిదిగుబడి వచ్చిందని ఏడీఏ అపర్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



భిక్కనూరు : మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఎక్సైజ్ అధికారులు శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ దశరథ్ ఆధ్వర్యంలో తనిఖీలు కొనసాగాయి. ఆయన వెంట దోమకొండ ఎక్సైజ్ సీఐ మధుసూదన్, ఎస్సై శ్రావణ్, హెడ్ కానిస్టేబుల్ మోయినొద్దీన్, కానిస్టేబుళ్లు వహీద్, జాకబ్, స్వాతి, బాల్‌రాజు తదితరులున్నారు.

వైఎస్ రాజశేఖరరెడ్డిని మరిచిన కాంగ్రెస్

- వైఎస్సార్‌టీపీ అసెంబ్లీ ఇన్‌చార్జి నీలం రమేశ్

కామారెడ్డి టౌన్: ఉమ్మడిరాష్ట్రంలో కోట్ల గుండెలను గెలిచిన దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డిని తెలంగాణ కాంగ్రెస్ పూర్తిగా మరిచిందని వైఎస్సార్‌తెలంగాణ పార్టీ కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి నీలం రమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐసీసీ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీ ప్రస్తుతం తెలంగాణలో పర్యటిస్తున్నారంటే అది ముమ్మాటికీ వైస్సార్ చేసిన పుణ్యమేనని అన్నారు. ఇప్పుడు ఆయన పేరు చెప్పకపోవడం దారుణమన్నారు. వైఎస్సార్ పథకాలను చూపుతూ ప్రచారం చేస్తున్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా వైఎస్సార్‌ను గుర్తు చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్‌ఆర్ పేరు చెబితే ఆయన కూతురు వైఎస్ షర్మిలను ప్రజలు ఆదరిస్తారని కాంగ్రెస్ భయపడుతుందని అన్నారు. వైఎస్సార్ లేనిదే మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఎక్కడ ఉండేవాడో గమనించాలని ఆయనకు సూచించారు. రాజన్న రాజ్యం రావాలంటే ఆయన బాటలో నడుస్తున్న వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు షర్మిలను గెలిపించుకోవాలని రమేశ్ ప్రజలను కోరారు.


మాట్లాడుతున్న రమేశ్

బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో పేదలకు మేలు


గోపన్‌పల్లిలో ప్రచారం చేస్తున్న సింధే


ఆలయంలో పూజలు చేస్తున్న సింధే దంపతులు

- జుక్కల్ అభ్యర్థి హన్మంత్‌సింధే

బిచ్కుంద/నిజాంసాగర్/మద్నూర్(జుక్కల్) : బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో నిరుపేదలకు మేలు చేకూరుతుందని జుక్కల్ అభ్యర్థి, ఎమ్మెల్యే హన్మంత్‌సింధే అన్నారు. బిచ్కుంద, జుక్కల్, మద్నూర్ మండలాల్లో శుక్రవారం నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో సింధే పాల్గొన్నారు. బిచ్కుంద మండలం గోపన్‌పల్లిలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. మహిళలు తిలకందిద్ది, హారతి ఇచ్చిన సింధేకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఎంపీపీ అశోక్, సర్పంచ్ శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ బాలు, నాయకులు నాల్చర్ రాజు, వెంకట్‌రావు పాల్గొన్నారు. మద్నూర్ మండలం సలాబత్‌పూర్‌లోని హనుమాన్ ఆలయంలో, మద్నూర్‌లోని సంతోషిమాత ఆలయంలో సింధే దంపతులు తమ ముగ్గురు కుమారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సభా ఏర్పాట్ల పరిశీలన

జుక్కల్ చౌరస్తా వద్ద సీఎం బహిరంగ సభ ఏర్పాట్లను సింధే పరిశీలించారు. ఈ నెల 30న సీఎం కేసీఆర్ రానుండడంతో సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నారు. కార్యకర్తలు, మహిళలు, రైతులను పెద్ద సంఖ్యలో తరలించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆయన వెంట హరీశ్‌సింధే, నాయకులు ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో భారీగా చేరికలు

కామారెడ్డి టౌన్: కామారెడ్డి, బీబీపేట మండలాలకు చెందిన ఆయా పార్టీల నాయకులు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్, సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబొద్దీన్, రాష్ట్ర నాయకులు నిట్టు వేణుగోపాల్‌రావు, తిర్మల్‌రెడ్డి, నాయకులు పున్న రాజేశ్వర్ రావు, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మాచారెడ్డి మండలంలో..

మాచారెడ్డి: మండలంలోని వెనుకతండాకు చెందిన 200 మంది ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి నర్సింగరావు గులాబీ కండువాలు కప్పారు. ఇప్పటికే మండలంలోని తొమ్మిది గ్రామాల్లో కేసీఆర్‌కు మద్దతుగా తీర్మానాలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవుసింగ్, ఎంపీటీసీ రేణ, నాయకుడు రెడ్డి నాయక్ తదితరులున్నారు.


పార్టీలో చేరిన వారితో గంప గోవర్ధన్

విజయాన్ని సీఎంకు బహుమతిగా ఇద్దాం

- ఎమ్మెల్యే జాజాల సురేందర్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఆధిపత్యపోరును పక్కన పెట్టి అన్నదమ్ముల్లా కలిసి పనిచేయాలని, నియోజకవర్గంలో భారీ విజయం సాధించి సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మండలంలోని మర్కల్‌స్టేజీ వద్ద ఉన్న అశోక్‌గార్డెన్స్‌లో శుక్రవారం సదాశివనగర్, రామారెడ్డి మండలాల బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జాజాల సురేందర్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతికార్యకర్తపై ఉందన్నారు. అన్ని పనులను పక్కనపెట్టి 40రోజుల పాటు పార్టీ కోసం పనిచేయాలని కోరారు. ఎన్నికల్లో గెలిపిస్తే మరో ఐదేళ్లపాటు మీ అందరికి సైనికుడిలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్సింలు, అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు మోహినొద్దీన్, రామారెడ్డి ఎంపీపీ దశరథ్‌రెడ్డి, భూంరెడ్డి భాస్కర్, సదాశివరెడ్డి, సాయిరెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎంఐఎం టికెట్ కోసం దరఖాస్తు

బిచ్కుంద(జుక్కల్) : జుక్కల్ నియోజకవర్గ ఎంఐఎం టికెట్ కోసం ఆ పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్‌కు మద్నూర్ మండలం తడ్గూర్ సర్పంచ్ మొగులాజీ దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం ఆయన అసదుద్దీన్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, అన్ని వర్గాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని, దరఖాస్తును పరిశీలిస్తామని అసదుద్దీన్ హామీ ఇచ్చినట్లు పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అఖిల్ తెలిపారు. సద్దాం, షేక్‌చాంద్, సైలానీ తదితరులు ఉన్నారు.


ఓవైసీతో జుక్కల్ నాయకులు

కేసీఆర్‌కు మద్దతుగా తీర్మానం



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్‌కు చెందిన రజక, పద్మశాలి, మాదిగ, గోసంగి, గొల్ల, కుర్మ కులసంఘాల ప్రతినిధులు శుక్రవారం కేసీఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేసి తీర్మాన పత్రాలను జెడ్పీటీసీ మినుకూరి రామ్‌రెడ్డికి అందజేశారు. నాయకులు, కులసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణోత్సవం



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అక్కంపల్లి-కిచ్చన్నపేటలో గురువారం రాత్రి శివపార్వతుల కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితులు అభిషేక్ శర్మ, అరుణ్ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.